కౌన్సిలర్‌కు సన్మానం

అర్చనాశివకుమార్‌ను శాలువాతో సన్మానిస్తున్న హరీశ్‌రావు

గజ్వేల్, జనవరి 27: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నాలుగో వార్డు కౌన్సిలర్ పంబాల అర్చనాశివకుమార్ సోమవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలువగా వారిని శాలువాతో సన్మానించారు. మున్సిపల్ కౌన్సిలర్ పదవీకాలం ముగియడంలో మాజీ చైర్మన్ ఎన్వీ.రాజమౌళితో పాటు వారు కలిశారు.

కందులు కొనుగోలు చేయడం లేదు సారు

ఎమ్మెల్యే పల్లా ఎదుట తమ గోడును వెళ్లబోసుకుంటున్న రైతులు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చిన రైతులు

చేర్యాల, జనవరి 27: వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కేంద్రంలో కందులు కొనుగోలు చేయడం లేదని, వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆకునూరుకు చెందిన పలువురు రైతులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎదుట తమ గోడును వెల్లబోసుకున్నారు. చేర్యాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే వచ్చినట్లు సమాచారం అందుకున్న సదరు రైతులు ఎమ్మెల్యేను కలిసి కందులు తీసుకువచ్చామని, లారీ లోడ్ కావడం లేదని తదితర సమాధానాలు చెబుతూ కందులు కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు.రైతుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా వెంట నే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే రైతుల కందులు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభింపజేసిన నాయకులు ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కందులను ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వ మద్ద తు ధర అందే విధంగా కొనుగోలు జరిపించాలని ఆదేశించారు.

కాంగ్రెస్ గూండాగిరిని ఉపేక్షించేది లేదు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 27: కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై చేస్తున్న దాడులు సరికాదని, ఇక కాంగ్రెస్ చేస్తున్న గూండాగిరిని ఉపేక్షించేదిలేదని మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ అన్నారు.సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ తదితరులు మాట్లాడారు. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇదే పద్ధతిలో దాడులు కొనసాగిస్తే తాము తగు విధంగా బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన లేదని పోలీసుల పాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకుల పై దాడులు నిలిపివేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు కాస్తా అటకు ఎక్కించారని, ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగు విధంగా గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, యూత్ నాయకులు సాగర్, ఆంజనేయులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, నాయకులు ఎర్రోళ్ల యాదగిరి, చంద్రం పాల్గొన్నారు.

ఓటమిని జీర్ణించుకోలేకనే దాడులకు కుట్రలు

చేర్యాలలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

చేర్యాల, జనవరి 27: నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయి ఓటమిని జీర్ణించుకోలేని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దాడులకు కుట్రలు పన్నుతున్నాడని, ఇందులో భాగమే నర్సాయపల్లి, జనగామ జిల్లా ఎర్రగుంటతండా ఘటనలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి ఆరోపించారు.సోమవారం పట్టణంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనగామ మండలం ఎర్రగుంటతండా గ్రామసభలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తల పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం పిరికిచర్య అన్నారు. గోపాలస్వామి, శశిధర్, ఎల్లయ్య, భాస్కర్, వెంకట్‌మావో, యాదగిరి, అరుణ్‌కుమార్, రవీందర్, రవికుమార్, నవీన్, శిరీష, బాలనర్సయ్య పాల్గొన్నారు.

దాడులకు దిగడం అప్రజాస్వామికం

జనగామలో బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం అప్రజాస్వామికమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ బీరన్న అన్నారు. దాడులకు దిగుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వైశ్యదర్శిని యాప్ ఆవిష్కరణ

సిద్దిపేట టౌన్,జనవరి 27 : సిద్దిపేట ఆర్యవైశ్యదర్శిని యాప్ రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త చీకోటి ప్రవీణ్ అన్నారు.సిద్దిపేట వారు నూతనంగా రూపొందించిన ఆర్యవైశ్యదర్శిని మొబైల్ యాప్‌ను స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో సోమవారం ఆయన ఆవిష్కరించారు. కొత్తకొండ రాజు,శ్రీనివాస్,తమ్మిశెట్టి వీరేశం, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వైశ్యులు రాజకీయంగా ఎదగాలి

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని సినీ నటుడు,ఆర్యవైశ్య మహాసభ ఇంటర్నేషనల్ నేత శ్రీనివాస్ అన్నారు.సిద్దిపేట వైశ్య భవన్‌లో వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, రత్నాకర్,రాజేందర్,కృష్ణమూర్తి, శివకుమార్,క్లబ్ అధ్యక్షుడు కుమార్,సత్యనారాయణ,శశాంక్,రమేశ్,నేతి వేణు, వీరేశం, మంజుల,రూపా,ధనలక్ష్మి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

ధర్మారంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తున్న మాలే రమేశ్

మిరుదొడ్డి, జనవరి 27: విద్యార్థులు నిష్ఠతో విద్యను అభ్యసిస్తే 10 జీపీఏ సాధించడం సులభతరంగా ఉంటుందని సామాజిక సమరసత వేదిక జిల్లా కో-కన్వీనర్ మాలే రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారంలో పదోతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించి పరీక్షల సామగ్రిని అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు 50 రోజుల సమయం ఉన్నందున విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజు, నరేశ్, రవి, స్వామి, రాజేశం పాల్గొన్నారు.

సర్కారు బడుల బలోపేతానికి కృషి చేయాలి

క్యాలెండర్, డైలీని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

చేర్యాల, జనవరి 27: పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం పద్ధ సోమవారం ఎంఈవో రచ్చ కిష్టయ్య ఎస్టీయూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సర్కారు బడులను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు కర్రోళ్ల స్వర్ణకుమార్, ప్రధాన కార్యదర్శి జంగిటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రేకులపల్లి లింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బస్వరాజు కనకయ్య, డాక్టర్ సాజిత్‌పాషా, ఉప్పల ప్రభాకర్, రాచమల్ల శ్రీనివాస్, సలేంద్రి యాదగిరి పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

గజ్వేల్: ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ బాధ్యులు

చేర్యాల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

మిరుదొడ్డి: అక్బర్‌పేట-భూంపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నేత వెంకటేశ్

చేర్యాల, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం సీపీఎం నుంచి యూపీఎస్‌కు మార్చే విధానాన్ని మానుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు కేవీయన్ రెడ్డి డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ సమీర్‌హైమద్‌ఖాన్‌కు మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.మండల ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.పరమేశ్వర్, కే.తిరుపతిరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, బ్రహ్మారెడ్డి, సూర్యనారాయణ, కోటేశ్ పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో...

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 27: పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్టీయూ కుకునూరుపల్లి మండలాధ్యక్షుడు కూరెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డికి వినతిప్రతం ఇచ్చారు. పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి తిరుమల వెంకటరమణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మద్దూరి రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిష్క రవీందర్, బోడ శ్రీనివాస్, తిప్పని అశోక్ పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లిలో...

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 27: ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీఆర్టీయూ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు సిద్ధి వెంకటేశ్ గౌడ్ అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, భగవాన్, నారాయణ, మధుసుదన్‌రెడ్డి, బాలకిషన్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, జనవరి 27: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఆర్డీవో చంద్రకళకు పీఆర్టీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, లింగంగౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో యు.శ్రీనివాస్, బషిరోద్దిన్, శివశంకర్, వేమారెడ్డి, బాలు పాల్గొన్నారు.

వర్గల్‌లో...

వర్గల్, జనవరి 27: వర్గల్ తహసీల్ కార్యాలయంలో పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ బాల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. పీఆర్టీయూ జిల్లాప్రధాన కార్యదర్శి శశిధరశర్మ, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మర్కుక్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

మర్కుక్‌లో..

మర్కుక్,జనవరి27: ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న మంజులారాజనర్సు

సిద్దిపేట, జనవరి 27: సిద్దిపేట పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ మేరకు పలువురు కౌన్సిలర్లు వివిధ వార్డుల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా.. మున్సిపల్ చైర్‌పర్సన్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారును ఆదేశించారు. భావిస్‌ఖాన్ కూల్చివేసిన వారిపై చర్యలు చేపట్టడంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని కౌన్సిలర్లు ప్రశ్నించారు.పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సిద్దిపేట పట్టణంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని.. వెంటనే స్థానిక మంత్రి రూ.25 కోట్లు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీకి నూతనంగా 32 మంది వార్డు ఆఫీసర్లు, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు విధుల్లో చేరగా.. వారు మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏజెండాలో పొందుపర్చిన 27 అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపింది.సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి పుల్లూరు బండ జాతర

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సిద్దిపేట అర్బన్, జనవరి 27: సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ వంశపారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచార్యులు, పుల్లూరు బండ దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్యగౌడ్ తెలిపారు. సోమవారం పుల్లూరు లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి.. అనంతరం జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంగళవారం పుల్లూరు హైస్కూల్ నుంచి రథయాత్ర నిర్వహిస్తామన్నారు. బుధవారం గుండంలో పవిత్ర స్నానాలు, మూలమంత్ర హవన కార్యక్రమాలు చేపడుతామన్నారు. గురువారం గోపాల కాలువల సేవలు, సాంస్కృతిక ఉత్సవాలు ఉంటాయన్నారు. శుక్రవారం లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం జరుగుతుందన్నారు. శనివారం నర సింహస్వామికి తుల సి అర్చన ఉంటుందన్నారు. మాజీ సర్పంచ్ పల్లె నరేశ్‌గౌడ్, వంశ పారంపర్య అర్చకులు వెంకట నర్సింహాచార్యులు, కృష్ణమచారి, రామకృష్ణమాచార్యులు, ఆలయ డైరెక్టర్లు దేవిరెడ్డి, యాదయ్య, రవి, రాములు, కిష్టయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో వేదిక నిర్మాణానికి విరాళం

వేదికను ప్రారంభిస్తున్న దాతల కుటుంబ సభ్యులు

చేర్యాల, జనవరి 27: మండలంలోని వీరన్నపేట జిల్లా ఉన్నత పాఠశాలలో వేదిక నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన మొగుళ్ల భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన సోదరులు తండ్రి మొగుళ్ల శివరాంరెడ్డి జ్ఞాపకార్థం రూ. లక్షా15 వేలు విరాళంగా అందించారు. దాతలు ఇచ్చిన నగదులో పాఠశాలలో వేదిక నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం హెచ్ఎం కోటగిరి ఎల్లమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాతల తల్లి బాలమ్మ, కుమార్తె స్వరూపరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, గ్రామస్తులు చంద్రం, కిరణ్‌కుమార్, అజయ్, కొండపురం మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువన్నపేటలో క్షుద్రపూజల కలకలం

కొమురవెల్లి, జనవరి 27: మండలంలోని గురువన్నపేటలో క్షుద్రపూజలు కలకలం రేపాయి. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తోక్కొజి రవి ఇంటి ఎదుట ఆది వారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నక్షత్రం ఆకారంలో పసుపు, కుంకుమతో ముగ్గ వేసి అందులో నిమ్మకాయ, కోడిగుడ్డు పెట్టారు. సోమవారం ఉదయం ఇంటి ఎదుట క్షుద్రపూజలు చేసిన గుర్తులు ఉండటంతో ఆ ఇంటి సభ్యులతో పాటు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గతంలో రెండేండ్ల క్రితం ఊరు బయట పాఠశాల ఆవరణలో క్షుద్రపూజలు జరగ్గా తాజాగా ఇప్పుడు ఇండ్ల మధ్యలోనే ఇలా జరగడంతో గ్రామస్తులు భయంతో బిక్కుబిక్కు మంటున్నారు.

దివ్యాంగులకూ సమాన హక్కులు

మాట్లాడుతున్న ఎంఈవో మనీల

హుస్నాబాద్‌టౌన్, జనవరి 27: సమాజంలో అందరితో పాటు దివ్యాంగులకు సైతం సమాన హక్కులు ఉంటాయని ఎంఈవో మనీల అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగుల హక్కులపై పిల్లలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తితో పాటు అన్నింటా సమాన హక్కులు, చట్టాలు ఉంటాయనే విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం న్యాయవాదుల ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, స్వాతి, శ్రావణి, భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు సద్గుణ, నర్సింహులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు అనిల్

అనిల్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాయపోల్, జనవరి 27: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 19 జాతీయ స్థాయి హాకీ పోటీలకు దౌల్తాబాద్ ఆదర్శ కళాశాల విద్యార్థి అనిల్ ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇటీవల నల్ల గొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 29వ తేదీ నుంచి జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో తెలంగాణ హాకీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. అనిల్‌ను కళాశాల పీడీ సురేశ్, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు అభినందించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సర్కార్



చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ టౌన్ నాయకులు

చేర్యాల, జనవరి 27: జనగామ మండలంలోని ఎర్రకుంట తండాలో బీఆర్ఎస్ కార్యకర్తల పై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకుల పై పోలీసులు లాఠీచార్జి చేయడం, దాడులను ప్రశ్నించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలు అడుగుతున్న ప్రశ్నల నుంచి వస్తున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేక దాడులకు దిగుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఇన్నారెడ్డి, తిరుపతి గౌడ్, యాదగిరి, పెద్ద భిక్షపతి, ఇప్పకాలయ భాస్కర్, అవుశర్ల కిశోర్ పాల్గొన్నారు.

పట్టపగలే ఆలయాల్లో చోరీ

సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 27: పట్టపగలే రెండు ఆలయాల్లో చోరీకి పాల్పడిన దొంగను గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసిన ఘటన సోమవారం మద్దూరు మండలం గాగిల్లాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నంగునూరు మండలంలోని ఖాతా గ్రామానికి చెందిన ఓ యువకుడు దూళిమిట్ట మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలోని హుండీ పగుల గొట్టి అందులో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లాడు. ఈ సన్నివేశమంతా ఆలయంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. అనంతరం అదే యువకుడు వెంటనే మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ శివాలయంలో ఉన్న హుండీ పగులగొట్టి అందులోని నగదును ఎత్తుకెళ్లాడు. హుండీ ధ్వంసం కావటాన్ని గమనించిన స్థానికులు చాకచక్యంతో దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి మద్దూరు పోలీసులకు అప్పగించారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 27: మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. ఫైనల్ మ్యాచ్ గాగిల్లాపూర్-వల్లంపట్ల జట్ల మధ్య హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో విజయం వల్లంపట్లను వరించింది. అనంతరం విజేతగా నిలిచిన వల్లంపట్లకు మొదటి బహుమతి, రన్నరప్‌గా నిలిచిన గాగిల్లాపూర్‌కు ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మేక మల్లేశం, బోయిని శ్రీనివాస్, బోల్లు కృష్ణవేణి చంద్రం, నాయకులు కనకచంద్రం, బొంగోని సురేశ్‌గౌడ్, ఏలూరి కృష్ణ, గుండెగోని మల్లేశం, ఉదయ్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వల్లంపట్ల జట్టుకు కప్‌ను అందజేస్తున్న నాయకులు

ఆత్మీయుడిని కోల్పోయాం

రామచంద్రం దశదిన కర్మలో పాల్గొన్న మాజీ జడ్పీ వైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ

చిన్నకోడూరు, జనవరి 27: ఆత్మీయుడిని కోల్పోయామని మాజీ జడ్పీ వైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ తెలిపారు. సోమవారం చిన్నకోడూరు మండలం మైలారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ రామచంద్రం దశదినకర్మలో మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామని శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కీస సత్యనారాయణరెడ్డి, మేడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రమేశ్, రాజారెడ్డి, ఎల్లం, గణేశ్, సుంచు రమేశ్, అబ్బిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

మట్లాడుతూ..ఇలాంటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని కష్టపడి చదవాలన్నారు. అనంతరం బీఎన్ రావును ఆధ్యాపకులు,విద్యార్థులు సత్కరించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్,అధ్యాపకులు శివకుమార్, సతీశ్‌కుమార్,శ్రీనివాస్ పాల్గొనారు.

సిద్దిపేట టౌన్,జనవరి 27 :విద్యార్థి దశ కీలకమైనదని, విద్యార్థులు బాగా చదివి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఫౌండర్ డాక్టర్ బీఎన్ రావు ఆకాంక్షించారు.సిద్దిపేట ఓయూ పీజీ కళాశాల లైబ్రరీకి సోమవారం పోటీ పరీక్షల పుస్తకాలను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆదిశగా అడుగులు వేయాలని సూచించారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవినాథ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మేక మల్లేశం, బోయిని శ్రీనివాస్, బోల్లు కృష్ణవేణి చంద్రం, నాయకులు కనకచంద్రం, బొంగోని సురేశ్‌గౌడ్, ఏలూరి కృష్ణ, గుండెగోని మల్లేశం, ఉదయ్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మందకృష్ణకు అభినందనల వెల్లువ

మిరుదొడ్డి, జనవరి 27: కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు 2025వ సంవత్సరం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ వైర్మన్ బక్కి వెంకటయ్య మంద కృష్ణ మాదిగను కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

'మల్లన్న' నిత్యాన్నదాన పథకానికి విరాళం

విరాళం అందజేస్తున్న కల్లం దంపతులు

చేర్యాల, జనవరి 27: కొమురవెల్లి మల్లికార్జున స్వామి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం హైదరాబాద్‌కు చెందిన కల్లం పూజితామహేందర్‌రెడ్డి దంపతులు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. విరాళం అందజేసిన దాతలను ఆలయ వర్గాలు ఘనంగా సన్మానించాయి. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుడి మల్లికార్జున్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, పాలకమండలి సభ్యుడు జయప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

##